# ఆన్లైన్ సాహిత్య క్విజ్

ఆన్లైన్ సాహిత్య క్విజ్

ఈ రోజు సాహిత్య ప్రశ్నలు:1

----------------------------------

1) 'కాలరేఖలు' నవలా రచయిత ఎవరు?

అంపశయ్య నవీన్

2) 'మునివాహనుడు' అనే నాటకాన్ని ఎవరు రాశారు?

కొలకలూరి ఇనాక్

3)' తైల పాయికా 'అనే  సంస్కృత అనువాద గ్రంథాన్ని ఎవరు రాశారు?

ఆచార్య రవ్వా శ్రీహరి

4) కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన' ఆటలో అరటిపండు' అనే బాల సాహిత్య రచన ఎవరిది?

డి సుజాతాదేవి

5) 'మునెమ్మ' నవలా రచయిత ఎవరు?

కేశవ రెడ్డి

సాహిత్య ప్రశ్నలు-2

1) ' వేయి పడగలు' అనే తెలుగు నవలను
' సహస్ర ఫణ్ ' అనే పేరుతో హిందీలోకి
అనువాదం చేసిన రచయిత ఎవరు?

*P.V. నరసింహారావు*

2)' ఉచ్చుల విషాదం' అనే నాటకాన్ని తెలంగాణ ప్రాంతానికి చెందిన ఏ రచయిత రాశాడు?

*సురవరం ప్రతాప రెడ్డి*

3) 1979 సంవత్సరంలో వెలువడిన 'ఖాకీ వనం' అనే నవలా రచయిత ఎవరు?

*K.N.Y. పతంజలి*

4) ఒక రాజును గెలిపించుటలో/ ఒరిగిన నరకంఠాలెన్నో / శ్రమజీవుల పచ్చి నెత్తురులు/ తాగిన ధనవంతులెందరో!
ఈ కవితా పంక్తులు ఏ కావ్యం లోనివి?

*అగ్నిధార ( దాశరధి కృష్ణమాచార్యులు)*

5) 1990 దశకం లో బాగా చర్చ జరిగి ప్రాచుర్యం లోకి వచ్చిన 'పనిపిల్ల ' కథను ఎవరు రాశారు?

*తుమ్మేటి రఘోత్తమరెడ్డి*

సాహిత్య క్విజ్ -3

1) నన్నయను నరేంద్రుడి బొంద లోనే
నిద్రపోనియ్యి
లేపకు
పీక నులిమి గోతిలోకి లాగుతాడు
పై కవితా పంక్తులు ఏ కవి రాశాడు?
జ: నిఖిలేశ్వర్ (యాదవ రెడ్డి )

2) 'దిద్దుబాటు 'కథను గురజాడ అప్పారావు
రాశాడు, అయితే ఏ పత్రికలో మొదటగా

అచ్చయింది?

జ: 1910 లో ఆంధ్ర భారతి పత్రిక

3) 'చార్మినార్ ' కథా సంపుటి ఏ ప్రసిద్ధ రచయితది?

జ: నెల్లూరి కేశవ స్వామి

4) 'డు ము వు లు 'ఈ కథ రాసింది ఎవరు?

జ: మల్లాది రామకృష్ణ శాస్త్రి

5) 'అద్దంలో జిన్నా' ఈ ప్రసిద్ధమైన కథను రాసిన రచయిత ఎవరు?

జ: దేవరకొండ బాల గంగాధర్ తిలక్

నేటి సాహిత్య ప్రశ్నలు-4

1) బసవా బసవా బసవా వృషాధిప' అనే మకుటంతో రాసిన, ఈ శతక కర్త ఎవరు?

పాల్కురికి సోమనాథుడు

2) 'ఉత్తర హరివంశం' ఎవరి రచన?

నాచన సోమన

3)' మహాప్రస్థానం' శ్రీ శ్రీ రాసిన ఈ కావ్యానికి యోగ్యతాపత్రం రాసింది ఎవరు?

చలం

4) శ్రీనాధుని తొలి రచన ఏది?

మరుత్తరాట్చరిత్ర

5) 'కొందఱకు తెనుగు గుణమగు
కొందఱకును సంస్కృతంబు గుణమగు,రెండుం

కొందఱకు గుణమగునె
నందఱ మెప్పించు కృతుల నయ్యె యెడలన్' అన్న కవి ఎవరు?

పోతన

-------------------------------------------------------

నేటి సాహిత్య ప్రశ్నలు -5

1) రాయప్రోలు సుబ్బారావు ఏ రచనకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది?

మిశ్రమంజరీ

2) ' ఉదయించని ఉదయాలు' దీర్ఘ కవితలు లేని రోజుల్లో వచ్చిన ఒక దీర్ఘ కవిత ఇది ఏ కవి రాశాడు?

నగ్నముని

3) 'మాక్లి దుర్గంలో కుక్క ' ఈ ప్రసిద్ధ కథను ఏ రచయిత రాశాడు?

విశ్వనాథ సత్యనారాయణ

4) శ్రీ నాథుడు రచించిన ఏ కావ్యంలో 'గుణనిధి ' పాత్ర కన్పిస్తుంది?

కాశీ ఖండం

5)1977 లో దివిసీమ ఉప్పెన వస్తువుగా వెలువడిన వచన కావ్యం ఏది?

కొయ్య గుర్రం

-------------------------------------------------------

-------------------------------------------------------

నేటి సాహిత్య ప్రశ్నలు-6

1) ప్రబంధ యుగం లో వచ్చిన ఏ కావ్యంలో
'కలభాషిణి' అనే నాయిక పేరు కన్పిస్తుంది?

కళాపూర్ణోదయం

2)' ఒసే తువ్వాలు అందుకో' ఈ కథను ఏ ప్రసిద్ధ కవి రచించాడు?

శ్రీ శ్రీ

3) భాగవతంలోని విభాగాలను స్కందాలు అంటారు, అయితే భాగవతంలో ఎన్నిస్కందాలు ఉన్నాయి?

12

4)' కర్పూర వసంతరాయలు' అనే కావ్యాన్ని డా: సి. నారాయణరెడ్డి రచించాడు, అయితే ఈ కావ్యంలోని నాయిక పేరేమిటి?

లకుమ

5) 'స్వేచ్ఛ' ఈ నవలను ఎవరు రాశారు?

ఓల్గా

--------------------------------------------------------

:

--------------------------------------------------------

నేటి సాహిత్య ప్రశ్నలు-8

🍀జవాబులు🍀

1) 'సంస్కృత ప్రాకృత తుల్యంబగు భాష తత్సమంబు ' అని ఏ వ్యాకరణ వేత్త నిర్వచిం చాడు?
జ :చిన్నయ సూరి

2) 'అముక్తమాల్యద' కావ్యాన్ని శ్రీకృష్ణదేవరాయలు రచించాడు, అయితే ఈ కావ్యానికి మరో పేరు ఏమిటి?
జ :విష్ణుచిత్తీయం

3) వరూధినీ ప్రవరాఖ్యుల  వృత్తాంతం ఏ కావ్యం లో ఉంది?
జ : మనుచరిత్ర

4) పాలగుమ్మి పద్మరాజు రాసిన ఏ కథకు 1952 సంవత్సరంలో అంతర్జాతీయ కథానికల పోటీలో ద్వితీయ బహుమతి వచ్చింది?
జ : గాలివాన

5) 'కాంతం' పాత్రను అపూర్వ రీతిలో సృష్టించిన రచయిత ఎవరు?

జ : మునిమాణిక్యం నరసింహారావు
-----------------------------------------------------

-----------------------------------------------------

నేటి సాహిత్య ప్రశ్నలు-7

1) పాఠం ఒప్ప జెప్పకపోతే
పెళ్లి చేస్తానని
పంతులుగారన్నప్పుడే
భయం వేసింది
ఆఫీసులో నా మొగుడున్నాడు
అవసరమున్నా సెలవియ్యడని
అన్నయ్య అన్నప్పుడే
అనుమానం వేసింది.
పై కవితా పంక్తులు ' బందిపోటు ' కవిత లోనిది, అయితే రచయిత్రి ఎవరు?
జవాబు : సావిత్రి

2) ఆనందవర్ధనుడు' రచించిన అలంకారశాస్త్రం పేరేమిటి?
జవాబు : ధ్వన్యాలోకం

3) ప్రపంచాన్ని కుదిపేసిన రచన' రూట్స్'
(Roots) ఎవరి రచన?
జవాబు :ఎలెక్స్ హెలీ

4) 'చంఘిజ్ ఖాన్'  ఈ చారిత్రక నవల ఎవరి రచన?
జవాబు :తెన్నేటి సూరి

5)'భవిష్యత్ చిత్ర పటం ' ఒకప్పుడు నిషేధించ బడిన  ఈ వచన కవితా సంపుటిని ఎవరు రాశారు?
జవాబు :పెండ్యాల వరవరరావు

---------------------------------------------------------

---------------------------------------------------------

🌻 నేటి  సాహిత్య ప్రశ్నలు-9 🌻

( నేటి జవాబులు )

1) 'చదువు'  ఇది ఒక నవల, అయితే ఈ నవలను ఎవరు రాశారు?
జ : కొడవటిగంటి కుటుంబరావు

2) "దిగిరాను దిగిరాను దివినుండి భువికి" ఈ ప్రసిద్ధి గాంచిన కవితా పంక్తులు ఏ కవి రాశాడు?
జ : దేవులపల్లి కృష్ణశాస్త్రి

3)" ఆడెనమ్మా! శివుడు! పాడెనమ్మా భవుడు"
అన్న కవి ఎవరు?
జ : పుట్టపర్తి నారాయణాచార్యులు

4) "పద్మ దేవుడు, శాంతిశ్రీ" ఈ పాత్రలు   డాక్టర్ సి. నారాయణరెడ్డి రచించిన ఏ గేయ కావ్యం లోనివి?
జ : నాగార్జున సాగరం

5) 'సిరిసిరిమువ్వ' శతక కర్త ఎవరు?
జ :శ్రీ శ్రీ

-----------------------------------------------------

🌻నేటి సాహిత్య ప్రశ్నలు-10🌻

👉 జవాబులు

1) 'ఆరుద్ర' గా ప్రసిద్ధి గాంచిన ఈ కవి అసలు పేరు ఏమిటి?
జ : భాగవతుల శివ శంకర్ శాస్త్రి

2) 'గతకాలము మేలు వచ్చు కాలము కంటెన్'
అన్న ప్రాచీన కవి ఎవరు?
జ : నన్నయ

3) "నన్ను గురించి కథ వ్రాయవూ " ఈ కథ రాసిన కథా రచయిత ఎవరు?
జ : బుచ్చిబాబు

4) "రాజుల్ మత్తులు వారి సేవ నరకప్రాయంబు " అని రాజ నింద చేసిన కవి ఎవరు?
జ : ధూర్జటి

5) "రమణీయార్థము నిచ్చు శబ్దాలే కవిత్వం" అన్న అలంకారికుడు ఎవరు?
జ : జగన్నాథుడు

-----------------------------------------------------

☘️ నేటి సాహిత్య ప్రశ్నలు-11☘️

1) "కొల్లాయి గట్టితేనేమి మా గాంధీ కోమటై
 పుట్టితే నేమి " అని స్వాతంత్రోద్యమ కాలంలో ఏ కవి అన్నాడు?

జ : బసవరాజు అప్పారావు

2) తెలుగులో మొట్టమొదటి వాగ్గేయకారుడు
అన్నమాచార్య, అయితే అన్నమయ్య ఎన్ని కీర్తనలు రచించాడు?

జ :32000

3) దేవులపల్లి రామానుజారావు నడిపిన పత్రిక పేరేమిటి?

జ :శోభ

4) 'మాలపల్లి ' నవలకు గల మరొక  పేరు ఏమిటి?

జ : సంగ విజయం

5) వ్యంగ్యమైన రచన' పిల్లి శతకం' ఏ కవి రాశాడు?

జ : డా.బోయి భీమన్న

-----------------------------------------------------

------------------------------------------------------

నేటి సాహిత్య ప్రశ్నలు-12

------------------------------------------------------

👉 జవాబులు 🍀

1) "ఆకాశపు టెడారిలో కాళ్ళు తెగిన
ఒంటరి ఒంటెలాగుంది  జాబిల్లి " అని
అన్న కవి ఎవరు?
జ : శ్రీ శ్రీ

2) "మాస్వామి" శతక కర్త ఎవరు?
జ :విశ్వనాధ సత్యనారాయణ

3) "అల్పజీవి" నవలా రచయిత ఎవరు?
జ : రావిశాస్త్రి  ( రాచకొండ విశ్వనాధ శాస్త్రి)

4)" ఎన్ జి ఓ" నాటక కర్త ఎవరు?
జ : ఆచార్య ఆత్రేయ

5) "ఇష్టార్థ వ్యవచ్ఛిన్న పదావళి కావ్యం"
అన్న అలంకారికుడు ఎవరు?

జ : దండి

-----------------------------------------------------

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-14🌱

👉 జవాబులు

1)" నా అక్షరాలు కన్నీటి జడులలో తడిసే దయాపారావతాలు
నా అక్షరాలు ప్రజాశక్తుల వహించే విజయ ఐరావతాలు" అన్న కవి ఎవరు?

జ : దేవరకొండ బాలగంగాధర్ తిలక్

2) తెలుగులో తొలి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్న రచన ఏది?

జ : ఆంధ్రుల సాంఘిక చరిత్ర

3) వసంతసేన, చారుదత్తుడు అనే పాత్రలు శూద్రకుడు రాసిన ఏ సంస్కృత నాటకం లో ఉన్నాయి?
జ : మృచ్ఛకటికం

4) "డిప్రెషన్ చెంబు" ఈ కథను ఎవరు రాశారు?

జ : వేలూరి శివరామ శాస్త్రి

5) 1947 సంవత్సరంలో తన 27 ఏళ్ల వయసులోనే " మృత్యుంజయులు " అనే నవలను ఏ రచయిత రాశాడు?

జ : బొల్లిముంత శివరామకృష్ణ

----------------------------------------------------

-----------------------------------------------------

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-13🌱

👉 జవాబులు

1) నేనింతా  ఒక పిడికెడు మట్టే కావచ్చు, కానీ  కలం ఎత్తితే నాకు ఒక దేశపు జెండాకున్న పొగరుంది. అన్న రచయిత ఎవరు?
జ : గుంటూరు శేషేంద్ర శర్మ

2) తెలుగులో తొలి వ్యాకరణ గ్రంధం 'ఆంధ్ర భాషా భూషణం' గ్రంథ రచయిత ఎవరు?
జ : కేతన  (మూలఘటిక కేతన)

3) ఖలీల్ జిబ్రాన్ రచన' ది ప్రాఫెట్'ను తెలుగులోకి  'జీవన గీత' పేరుతో ఎవరు అనువదించారు?
జ : కాళోజి నారాయణరావు

4)' మాళవికాగ్నిమిత్రం '  అనే సంస్కృత నాటకాన్ని  ఎవరు రచించారు?
జ : కాళిదాసు

5) భారతదేశానికి నోబెల్ బహుమతి సాహిత్యరంగంలో ప్రథమంగా ఏ  కావ్యానికి లభించింది?
జ : గీతాంజలి

---------------------------------------------------------

-----------------------------------------------------------

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-14🌱

👉 జవాబులు

1)" నా అక్షరాలు కన్నీటి జడులలో తడిసే దయాపారావతాలు
నా అక్షరాలు ప్రజాశక్తుల వహించే విజయ ఐరావతాలు" అన్న కవి ఎవరు?

జ : దేవరకొండ బాలగంగాధర్ తిలక్

2) తెలుగులో తొలి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్న రచన ఏది?

జ : ఆంధ్రుల సాంఘిక చరిత్ర

3) వసంతసేన, చారుదత్తుడు అనే పాత్రలు శూద్రకుడు రాసిన ఏ సంస్కృత నాటకం లో ఉన్నాయి?
జ : మృచ్ఛకటికం

4) "డిప్రెషన్ చెంబు" ఈ కథను ఎవరు రాశారు?

జ : వేలూరి శివరామ శాస్త్రి

5) 1947 సంవత్సరంలో తన 27 ఏళ్ల వయసులోనే " మృత్యుంజయులు " అనే నవలను ఏ రచయిత రాశాడు?

జ : బొల్లిముంత శివరామకృష్ణ

---------------------------------------------------------

-----------------------------------------------------------

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-15🌱

👉 జవాబులు🌲

1)" నా యీ వచన పద్యాలనే దుడ్డు కర్రల్తో
పద్యాల నడుముల్ విరుగదంతాను " అన్న కవి ఎవరు?

జ :పఠాభి రామిరెడ్డి

2) 'చలినెగళ్ళు' ఈ వచన కవితా సంపుటిని ఎవరు రాశారు?

జ : పెండ్యాల వరవరరావు

3)' కీలుబొమ్మలు' నవలా రచయిత ఎవరు?

డా :G.v. కృష్ణారావు

4)' సత్కవుల్ హాలికులైననేమి' అన్న కవి ఎవరు?

జ : పోతన

5) 'సీతారామారావు' ఇది ఒక నవల లోని పాత్ర, తెలుగులో మొట్టమొదటి ఏ మనోవైజ్ఞానిక నవలలోని పాత్ర ఇది?

జ : అసమర్ధుని జీవయాత్ర

-----------------------------------------------------

------------------------------------------------------

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-16🌱

👉 జవాబులు

1) నన్నయ భారత అవతారికలోని "ప్రసన్న కథా కవితార్థ యుక్తి"ని విశ్లేషిస్తూ ఒక ఉత్తమ సాహితీ విమర్శ ను వెలువరించిన కవి (రచయిత) ఎవరు?

 జ : విశ్వనాథ సత్యనారాయణ

2) ప్రపంచ నవలా సాహిత్యంలో ప్రఖ్యాతి గాంచిన 'అమ్మ' నవలను ఎవరు రాశారు?

జ : మక్సీమ్ గోర్కి

3) "కంఠీరవం, ఆండాళమ్మ, కొమరయ్య, రామభూపాల్ రావు "ఈ పాత్రలు ఏ నవలలో వస్తాయి?

 జ : ప్రజల మనిషి

4) "కావ్యాలంకార చూడామణి" గ్రంథ కర్త ఎవరు?

 జ : విన్నకోట పెద్దన

5) వాసిరెడ్డి సీతాదేవి రచించిన ఏ నవల, ఆనాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే నిషేధించబడింది?

 జ : మరీచిక

-------------------------------------------------------

--------------------------------------------------------

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-19☘️

👉 జవాబులు 🌱

1) "చిన్నారి పొన్నారి చిరుత కూకటి నాడు..........." అనే పద్యంలో తన రచనలను వివరించిన కవి ఎవరు?

జ : శ్రీనాథుడు

2) కొడవటిగంటి కుటుంబరావు(కొ. కు ) సంపాదకత్వంలో వెలువడిన బాలల పత్రిక ఏది?

జ : చందమామ

3) 'మాలతీమాధవం' ఈ సంస్కృత నాటకాన్ని ఎవరు రచించారు?

జ : భవభూతి

4) 'అతడు -ఆమె' ఇది ఒక నవల పేరు, ఎవరు రాశారు?

జ : ఉప్పల లక్ష్మణరావు

5) తొలి తెలుగు నాటకం 'మంజరీ  మధుకరీయం ' ఈ నాటక రచయిత ఎవరు?

జ : కోరాడ రామచంద్ర శాస్త్రి

-------------------------------------------------------

--------------------------------------------------------

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-17☘️

👉  జవాబులు

1) "'ఆంధ్రావళి మోదముం బొరయునట్లు " కవిత్వం రాస్తానన్న కవి ఎవరు?

జ :తిక్కన

2) 'హరిజన శతకం' రాసిన కవి ఎవరు?

జ :కుసుమ ధర్మన్న

3) 'పాలేరు' నాటకాన్ని రాసిన రచయిత
ఎవరు?

జ : బోయి భీమన్న

4) దిగంబర కవుల్లో ఒకరైన 'నిఖిలేశ్వర్'
అసలు పేరేమిటి?

జ : యాదవ రెడ్డి

5) 'కాలాతీత వ్యక్తులు' ఈ ఒక్క నవలతోనే
పేరు ప్రఖ్యాతులు సంపాదించిన రచయిత్రి ఎవరు?

జ :డా :పి. శ్రీదేవి

---------------------------------------------------------

---------------------------------------------------------

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-18🍀

, 👉 జవాబులు

1) "సుకవి జీవించె ప్రజల నాలుకల యందు"
పై పద్య పంక్తి ఏ కావ్యం లోనిది ?

జ :ఫిరదౌసి

2) 'శ్రీరంగరాజ చరిత్ర' ను రచయిత 'నవీన ప్రబంధంబు 'అని మాత్రమే
తెలిపాడు. అయితే ఈ నవల రచన ఎవరిది?

జ : నరహరి గోపాలకృష్ణమ శెట్టి

3)' అనంతం' ఏ కవి స్వీయ చరిత్ర?

జ : శ్రీ శ్రీ

4) 'హాహా హూహూ 'ఇది ఒక  హాస్య నవల,  ఇది ఎవరు రాశారు?

జ : విశ్వనాథ సత్యనారాయణ

5)'ధనత్రయోదశి '  ఒక  కథానిక  ఇది, అయితే ఈ కథను ఎవరు రాశారు?

జ : బండారు అచ్చమాంబ

-----------------------------------------------------

------------------------------------------------------

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-20🍀

👉 జవాబులు

1) 'అతులిత మాధురీ మహిమ'ఏ ప్రాచీన కవి కవితా గుణం?

జ : ధూర్జటి

2) 'కావ్యప్రకాశము ' అనే ఈ లక్షణ గ్రంథాన్ని ఎవరు రాశారు?

జ : మమ్మటుడు

3) 'నందక రాజ్యము' నాటక కర్త ఎవరు?

జ : వావిలాల వాసుదేవ శాస్త్రి

4) వీరేశలింగం పంతులు రాసిన' రాజశేఖర చరిత్ర' కు గల మరొక పేరేమిటి?

జ : వివేక చంద్రిక

👉(వివరణ,: 'శ్రీరంగరాజు చరిత్ర ' కు 'సోనాబాయి పరిణయం 'అనే మరొక పేరు ఉంది. గమనించగలరు )

5) 'సకల నీతి సమ్మతం ' అనే తొలి సంకలన కావ్యం ఎవరిది?

జ : మడికి సింగన

---------------------------------------------------------

----------------------------------------------------------

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-21🍀

👉 జవాబులు

1) "శ్రీ గాంధీ నామం  మరువాం మరువాం సిద్ధము జైలుకు వెరువాం వెరువాం" అన్నది ఎవరు?

జ : దామరాజు పుండరీకాక్షుడు

2) ఏకో రసః కరుణ ఏవ- కరుణ రసం ఒక్కటే రసం అన్నది ఎవరు?

జ : భవభూతి

3) 'విమర్శిని' కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన ఈ సాహిత్య వ్యాసాల సంపుటిని,  ఎవరు రాశారు?

జ : కొలకలూరి ఇనాక్

4)" కంబుకంధరచరిత్ర" ఇదే మొదటి తెలుగు నవలగా(1865) సాహిత్య చరిత్రకారులు భావిస్తున్నారు. అయితే  పై నవలా రచన ఎవరిది?

జ : తడకమళ్ళ కృష్ణారావు

5) "సత్యహరిశ్చంద్రీయము" ఇది ఒక ప్రఖ్యాత నాటకం. ఇది1930 సంవత్సరములో ఉప్పు సత్యాగ్రహం సమయంలో రచయిత కారాగారం లో ఉండి రచించాడు, ఈ నాటక కర్త ఎవరు?

జ : బలిజేపల్లి లక్ష్మీకాంతం కవి

---------------------------------------------------

----------------------------------------------------

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-22🍀

1) ప్రాణములొడ్డి ఘోర గహ
నాటవులన పడగొట్టి, మంచి మా
గాణమలన్ సృజించి ఎము
కల్ నుసి నుసి జేసి పొలాలు దున్ని భోషాణములన్ నవాబునకు
పై కవితా పంక్తులు ఏ కావ్యం లోనివి?

అగ్నిధార

2) 'శుద్ధాంతకాంత' ఈ నవలను ఎవరు రాశారు?

సురవరం ప్రతాపరెడ్డి

3) కొరవి గోపరాజు రాసిన కథా కావ్యమేది?

సింహాసన ద్వాత్రింశిక

4) 'ముద్రారాక్షసం' ఇది ఒక సంస్కృత నాటకం
ఏ నాటక రచయిత రాశాడు?

విశాఖదత్తుడు

5) ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కవిత 'బ్యాంగిల్ సెల్లర్స్' ఎవరు రాశారు.?

సరోజినీ దేవి

---------------------------------------------------

-------------------------------------------------------

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-24🍀

👉 జవాబులు

1 స్ఫురదరుణాంశు రాగ రుచి
బొంపిరి వోయి నిరస్త నీరదా
వరణములై దళత్కముల వైభవ జృంభణ
ముల్లసిల్ల,...............
పై పద్య పంక్తులు ఏ ప్రాచీన కవి తొలి పద్యం అంటారు?

జ :ఎఱ్ఱన

2) తెలుగులో తొలి దండకం ఏది?

జ :భోగిని దండకం

3) 'గొల్ల రామవ్వ' అనే కథను తెలంగాణ సాయుధ పోరాట నేపథ్యంలో ఏ రచయిత రాశాడు?

జ :P.V నరసింహారావు

4) భారతీయ కథా సాహిత్యానికే కాకుండా యావత్ ప్రపంచ కథా సాహిత్యానికే తలమానికం అనదగిన మహా గ్రంథం 'బృహత్కథ' ఎవరు రాశారు?

జ : గుణాఢ్యుడు

5) 'రాధిక సాంత్వనము ' ఇది ఒక శృంగార ప్రబంధం, ఏ కవయిత్రి రాసింది?

జ : ముద్దుపళని

-------------------------------------------------------

-------------------------------------------------------

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-23🍀

1) కనకపు సింహాసనమున
శునకమును గూర్చుండబెట్టి శుభ లగ్నమునన్
వొనరగఁ బట్టముఁ గట్టిన
వెనకటి గుణమేల మాను.............
పై పద్యం ఏ శతకం లోనిది?

జ :సుమతీ శతకం

2) ప్రబంధ కవితా పితామహుడు ఎవరు?

జ : అల్లసాని పెద్దన

3) 'సుగ్రీవ విజయం' ఇది యక్షగానాలలో మొట్టమొదటిదని పండితుల భావన. అయితే ఈ యక్షగాన రచయిత ఎవరు?

జ : కందుకూరి రుద్రకవి

4) 'మాదాలస చరిత్ర' ఇది సంస్కృత కృతి. ఏ కవి దీనిని రచించాడు?

జ : శ్రీ కృష్ణ దేవరాయలు

5) చుట్టుముట్టు సూర్యాపేట
నట్టనడుమ నల్లగొండ
ఆవాల హైదరాబాద్
తర్వాత గోలకొండ
గోలకొండా ఖిల్లా కింద...........
తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఈ పాటను ఏ కవి రాశాడు?

జ : బండి యాదగిరి

---------------------------------------------------------

----------------------------------------------------------

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-25🍀

👉 జవాబులు

1) " శ్రీవాణి గిరిజాశ్చి రాయ దధతో వృక్షో ముఖాం గేషు యే
లోకానాం స్థితి మావహన్త్య విహతాం స్త్రీ పుంసయోగో ద్భవామ్"
ఈ మంగళకర సంస్కృత శ్లోకాన్ని ఏ ప్రాచీన కవి తన కావ్యావతారికలో చేర్చాడు?

జ : నన్నయ

2) కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన
'స్వరలయలు' ఎవరి రచన?

జ : సామల సదాశివ

3)' కావ్యాలంకార సూత్ర వృత్తి' ఇది ఒక అలంకారశాస్త్ర గ్రంథం, ఏ అలంకారికుడు రాశాడు?

జ : వామనుడు

4) 'ఇలియడ్ ' ఇది గ్రీకు మహాకావ్యం, ఈ కావ్య రచయిత ఎవరు?

జ : హోమర్

5) ప్రథమాంధ్ర ద్విపద గ్రంథం 'బసవ పురాణం' ఎవరు రచించారు?

జ : పాల్కురికి సోమనాథుడు

---

---

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-26🍀

👉 జవాబులు

1) "ఏ గతిరచించిరేని సమకాలము వారలు మెచ్చరు గదా " అని వాపోయిన ప్రాచీన కవి ఎవరు?

జ : చేమకూర వెంకటకవి

2) తెలుగు భాష ఇటాలియన్ భాష వలె అజంతాలుగా ఉండటం వలన, తెలుగును "ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్" అని ఏ యాత్రికుడు అన్నాడు?

జ : నికోలోకాంటి

3) 'ప్రతాపరుద్ర యశోభూషణం' అనే అలంకార శాస్త్ర గ్రంథాన్ని ఎవరు రాశారు?

జ : విద్యానాథుడు

4) 'దాశరథి శతకం' ఎవరు రాశారు?

జ : కంచర్ల గోపన్న/ రామదాసు

5)' బారిస్టర్ పార్వతీశం' హాస్య నవలను ఏ రచయిత రాశాడు?

జ : మొక్కపాటి నరసింహ శాస్త్రి

---

---

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-28🍀

👉 జవాబులు

1) "అన్నపు రాసులు ఒకచోట
ఆకలి మంటలు ఒకచోట
హంసతూలిక లొక చోట
అలసిన దేహా లొక చోట "
పై కవితా పంక్తులు ఏ కవి అన్నాడు?

జ : కాళోజీ నారాయణరావు

2) మహాభారతం 18 పర్వాలు గల ఇతిహాస మహాకావ్యం, అయితే ఇందులోని చివరి 18వ

పర్వాన్ని ఏమంటారు?

జ : స్వర్గారోహణ పర్వం

3) 'నరస భూపాలీయం ' ఇది ఒక లక్షణ గ్రంథం, ఏ కవి రాశాడు?

జ : రామరాజభూషణుడు

4) 'స్వప్నవాసవదత్త' ఈ సంస్కృత నాటకాన్ని
ఏ నాటక రచయిత రాశాడు?

జ : భాసుడు

5) తెలంగాణ మాండలికంలో వచ్చిన తొలి బాలల కథా సంకలనం 'బడి పిలగాల్ల కతలు'
ఈ పుస్తక రచయిత ఎవరు?

జ : పెండెం జగదీశ్వర్

-----------------------------------------------------

-----------------------------------------------------

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-27🍀

👉 జవాబులు

1) "వచియింతు వేములవాడ భీమన  భంగి
ఉద్దండలీల నొక్కొక్క మాటు.....

పై సీస పద్యంలో ఉద్దండలీల, ఉభయ వాక్ప్రౌఢి, రసాభ్యుచితబంధం, సూక్తి వైచిత్రి
తన కవితా లక్షణాలుగా ఏ ప్రాచీన కవి పేర్కొన్నాడు?

జ : శ్రీనాథుడు

2) "ఈ జంట నగరాలు- హేమంత శిశిరాలు"
అనే ఆధునిక కావ్యం ఏ కవి రాశాడు?

జ :ఉత్పల సత్యనారాయణ

3) తెలంగాణ తొలితరం కథా సంకలనం లోని 'నౌకరి' కథను నల్లగొండ కు చెందిన ఏ రచయిత రాశాడు?

జ : పైడిమర్రి వెంకట సుబ్బారావు

4)' గద్దర్ ' ఒక ప్రజా వాగ్గేయకారుని కలం పేరు, అయితే ఈ కవి గాయకుని అసలు పేరేమిటి?

జ : గుమ్మడి విఠల్ రావు

5)' రంగులు' (1984) ఈ కథా సంపుటిని తెలంగాణకు చెందిన ఏ ప్రముఖ కథా రచయిత రాశాడు?

జ : డా. బోయ జంగయ్య

---

---

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-29🍀

👉 జవాబులు

1) టిట్టిభ సెట్టి అను వైశ్య యువకుడు మరియు అతని స్నేహితుడు శ్రోత్రియ యువకుడైన గోవింద మంచన శర్మ ఇద్దరు కలిసి ఒకనాడు వేకువ వేళ మొదలు రాత్రి వరకు కాకతీయుల కాలంలో, ఏకశిలా నగర వీధుల్లో విలాసార్థము విహరించి అచ్చటచ్చట చూసిన వింతలు, వినోదములు మొదలైన కేళీ విలాసముల వర్ణన గల గ్రంథం ఏది?

జ : క్రీడాభిరామం

2) ' కావ్య మీమాంస' ఒక అపూర్వమైన కావ్య శాస్త్ర గ్రంథం. దీనిని ఏ అలంకారికుడు రాశాడు?

జ : రాజశేఖరుడు

3) అచ్చ తెలుగు తొలి కావ్యం 'యయాతి చరిత్ర' ఈ కావ్యకర్త  ఎవరు?

జ :పొన్నగంటి  తెలగన

4) తెలుగు సాహిత్యంలో నిరోష్ఠ్య కావ్యం 'దశరథ రాజనందన చరిత్ర' 16వ శతాబ్దపు ఏ కవి రచించాడు?

జ : మరింగంటి సింగరాచార్యులు

5) ఫ్యూడల్ వ్యవస్థలో పేదవారికి ఏ విధంగా అన్యాయాలు జరిగేవో చెప్పే కథ 'సంఘాల  పంతులు' ఈ కథా రచయిత ఎవరు?

జ : సురవరం ప్రతాపరెడ్డి

-----------------------------------------------------

------------------------------------------------------

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-30🍀

👉 జవాబులు

1) ఏ వేదము పఠించె లూత? భుజంగం బే శాస్త్రముల్ సూచె దా
నే విద్యాభ్యసనం బొనర్చె  గరి; చెం చే మంత్ర మూహించె? బో
ధావిర్భావ నిదానముల్ చదువులయ్యా? కావు ; నీ పాదరసం
సేవసక్తియె కాక జంతు తతికిన్............

పై పద్యం  శివభక్తి కలిగిన ఏ ప్రాచీన కవి రాశాడు?

జ :ధూర్జటి

2) ద్విపదలో రచించిన 'నవనాధ చరిత్ర' గ్రంథ
కర్త ఎవరు?

:జ :గౌరన

3) కుమార కంపరాయ ల దిగ్విజయము లపై ఆయన పత్ని గంగాదేవి సంస్కృతంలో ఒక కావ్యం రాసింది, ఆ కావ్యం పేరేమిటి?

జ :మధురా విజయం

4) తాజ్ మహల్ కష్టజీవుల ను వెక్కిరించు శిల్పమని,' తాజ్ మహల్ ను పడగొట్టండోయ్'
అని తన గేయంలో చెప్పిన కవి ఎవరు?

జ :ఆలూరి బైరాగి

5) 'త్వమేవాహం'(నీవే నేను) కావ్య కర్త
ఎవరు?

జ :ఆరుద్ర

---------------------------------------------------------

----------------------------------------------------------

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-31🍀

👉 జవాబులు

1) పాలసముద్రాన పవ్వళించిన స్వామి
గొల్ల ఇండ్ల పాలు కోరుటేల
మంది సొమ్ము మీద ఎల్ల వారికి తీపి
- - - - - - - - - - - - - - - - - - - - -
ప్రసిద్ధి చెందిన ఒక శతకం లోనిది ఈ పద్యం,
అయితే కవి ఎవరు?

జ : వేమన

2)' కేయూరబాహు చరిత్ర' ఈ రసవత్కావ్యమును ఏ కవి రచించాడు?

జ : మంచన

3)' చిరుతొండనంబి కథ' అనే వృత్తాంతం తో
ఉన్న శ్రీనాధుని కావ్యం ఏది?

జ : హరవిలాసం

4) ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యుద్ధము-శాంతి
(War and peace ) నవలా రచయిత
ఎవరు?

జ :లియో టాల్ స్టాయ్

5) 'సలాం హైదరాబాద్' ఇది ఒక నవల పేరు,
అయితే ఈ నవలా రచయిత పేరేమిటి?

జ : పరవస్తు లోకేశ్వర్

---

---

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-32🍀

👉 జవాబులు

1) ప్రకాశం తో పెళ్లి తర్వాత అందరు స్త్రీలు ఆలోచించి నట్లే మొదట్లో అరుణ ఆలోచిస్తుంది. తనను ఎంతో కట్టడి చేసిన కుటుంబం నుంచి తప్పించిన ప్రకాశం అంటే మనసంతా కృతజ్ఞతే ఉంటుంది. చాలా నిరాడంబరంగా ప్రకాశం ఆమెను పెళ్లి చేసుకుంటాడు. ఎటువంటి చెడు అలవాట్లు లేవు. అయితే అతనిలోని పురుషాధిక్యతను అరుణ ఎంత మాత్రం సహించలేక పోతుంది. పెనం మీదనుంచి పొయ్యిలో పడ్డట్లు అయ్యింది అరుణ పరిస్థితి. ఒక కుటుంబం నుంచి

మరో కుటుంబానికి మారినంత మాత్రాన స్వేచ్ఛ సాధించినట్లు కాదని ఆమెకు ఆలస్యంగా అర్థమైంది.

ఒక నవల లోని ప్రకాశం, అరుణ పాత్రలు. అయితే ఆ నవల రచయిత్రి పేరేమిటి?

జ : ఓల్గా

2) 'ఆంధ్రనాయక శతకం 'ఏ కవి రచించాడు?

జ : కాసుల పురుషోత్తం కవి

3) 'దుర్గేశ నందిని 'అనే నవలను ఏ భారతీయ నవలాకారుడు రాశాడు?

జ : బంకించంద్ర చటర్జీ

4) "మాయదారి ఆవుదూడలు
మాటిమాటికి కంచ దుంకి
పంటచేలు పాడు చేశాయా ఓ పాలబుగ్గల జీతగాడా
పాలికాపు నిన్నే కొట్టాడా"

పై పాట తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మరియు ప్రముఖ వాగ్గేయకారుడు
రాశాడు, ఆ రచయిత ఎవరు?

జ : సుద్దాల హన్మంతు

5) తెలంగాణ ఉద్యమాన్ని ఆ తర్వాత పరిణామక్రమాన్ని చిత్రించిన నవల' మలుపు తిరిగిన రథచక్రాలు' నవల రచయిత్రి ఎవరు?

జ : ముదిగంటి సుజాతారెడ్డి

------------------------------------------------------

👉

🌱నేటి సాహిత్య ప్రశ్నలు-33🍀

🌹శ్రీ శ్రీ  జన్మ దినోత్సవ శుభాకాంక్షలతో🌹

-----------------------------------------------------------

1)  "కృష్ణశాస్త్రి బాధ ప్రపంచానికి బాధ
ప్రపంచపు బాధ శ్రీ శ్రీ బాధ"
అని చమత్కరించిన రచయిత ఎవరు?

జ : చలం ( గుడిపాటి వెంకటాచలం)

2)  'బుక్కులు' లోని అంశాలతో కథలు రచించిన కథా రచయిత ఎవరు?

జ : రావిశాస్త్రి

3) శ్రీ శ్రీ    'స్విన్ బర్న్'   అనే  కవిని ప్రశంసించి నంతగా మరే ఇతర కవిని ప్రశంసించలేదంటారు, అయితే ఈ  స్విన్ బర్న్
అనే కవి ఏ దేశస్థుడు?

జ : ఇంగ్లాండ్ ( లండన్)

4) ఆంధ్ర విశ్వవిద్యాలయం తొలి వైస్ ఛాన్స్ లర్ అయిన కట్టమంచి రామలింగారెడ్డి 'ముసలమ్మ మరణం 'అనే కావ్యం రచించడం తో పాటు, విమర్శ రంగంలో ప్రసిద్ధమైన ఒక గ్రంథం రచించాడు. ఆ గ్రంథం పేరేమిటి?

జ : కవిత్వ తత్వ విచారం

5)  'Antony and Cleopathra' అనే నాటకాన్ని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఏ నాటక రచయిత రాశాడు?

జ : విలియం షేక్స్ పియర్

-----------------------------------------------------------